క్లుప్తంగా

వసతిగృహం సందర్శించిన డీటీడీఓ



అమ్రాబాద్: పదర మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలికల వసతి గృహాన్ని గురువారం డీటీడీఓ కమలాకర్‌రెడ్డి సందర్శించారు. వసతిగృహం పరిసరాలు, విద్యార్థినుల హాజరు, మెనూ రికార్డులను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని వార్డెన్ తిరుపతమ్మకు సూచించారు. అలాగే ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఐటీడీఏ ఏపీఓగా యాదమ్మ

మన్ననూర్: సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) కార్యాలయ ఏపీఓగా యాదమ్మను నియమించినట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంత కాలంగా ఏటీడీఓగా విధులు నిర్వహిస్తున్న యాదమ్మకు ఏపీఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలి

అచ్చంపేట రూరల్: రాష్ట్ర మంత్రివర్గంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ గిరివర్ధన్‌గౌడ్ కోరారు. గురువారం పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ ఓబీసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దాదాపు 20 ఏళ్లుగా జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఓబీసీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



తాడూరు: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రత్యేకాధికారి ఎంపీడీఓ జ్యోతిపరోసియాను పేర్కొన్నారు. గురువారం స్థానిక రచ్చబండ వద్ద నిర్వహించిన గ్రామ సభలో గ్రామ సమస్యలను వార్డులవారీగా అడిగి తెలుసుకున్నారు. రెండో వార్డులో ఆరు నెలల నుంచి హైమాస్ట్ లైట్లు పడడంలేదని గ్రామస్తులు వివరించారు. సమావేశంలో కార్యదర్శి పవన్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టూరిజం హబ్‌తో ఒరిగేదేమి లేదు

మన్ననూర్: నల్లమలను టూరిజం హబ్‌గా ఏర్పాటు చేయడంతో చెంచులకు ఒరిగేదేమి లేదని అప్పాపూర్ మాజీ సర్పంచ్ బాల గురువయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. టూరిజం హబ్ ఏర్పాటుతో చెంచులకు ఏమాత్రం ఉపయోగం ఉండదన్నారు. చెంచులకు విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. టూరిజం హబ్‌తో చెంచుల మనుగడ కష్టమవుతోందని వివరించారు. అటవీ సరిహద్దు ప్రాంతం నుంచి చెంచులను తరిమివేసేందుకు ఇదో కుట్ర అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సీహెచ్‌సీలో కు.ని ఆపరేషన్లు



ఉప్పునుంతల: ఇక నుంచి స్థానిక సీహెచ్‌సీలో క్రమం తప్పకుండ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహిస్తునట్లు జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ రమేష్‌చంద్ర పేర్కొన్నారు. గురువారం ఆయన సీహెచ్‌సీలో ఏడుగురి మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు స్వప్న, బిక్కులాల్, హరిత, రమాకాంత్, శివలీల, ఫార్మసిస్టు శ్రీనివాసులు, స్టాఫ్ నర్సులు ఉపత్, వెంకటమ్మ, సిబ్బంది నిర్మల, రేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఊర్కొండ: మండల కేంద్రంలోని జాతీయ రహదారి జడ్చర్ల కోదాడ రహదారిపై గురువారం స్థానిక ఎస్ఐ వీరబాబు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాల పత్రాలు పరిశీలించారు. రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట



కాంసానిపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

వంగూరు: రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం రంగాపూర్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసాపై నిర్వహించిన చర్చావేదికకు ఎమ్మెల్యే హాజరయ్యారు. రైతుల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పది ఎకరాల వరకే రైతుభరోసా ఇవ్వాలని మెజార్టీ రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామన్నారు. సమావేశంలో ఎంపీపీ భీమమ్మ, జెడ్పీటీసీ సభ్యులు కేవీఎస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు సన్మానం

ఉప్పునుంతల: స్థానిక కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై వారిని సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. మండలంలోని కాంసానిపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ తిప్పర్తి అరుణ, వైస్ ఎంపీపీ వెంకటేష్, జెడ్పీటీసీ అనంతప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీలు, మండల ప్రత్యేకాధికారి నాగేందర్, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రావు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బాల చందర్ సృజన్, తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్అండ్‌బీ డీఈఈ జలంధర్, ఏఈ లక్ష్మీపతి, నాయకులు నర్సింహ్మారెడ్డి, అనంతరెడ్డి, జంగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, ఇన్‌చార్జ్ డీఎల్‌పీఓ వెంకటయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

చారకొండ: మండల కేంద్రంలో రూ.1.33 కోట్ల వ్యయంతో నిర్మించిన 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలకు లోవోల్టేజీ సమస్య లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల విజేందర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గుర్వయ్య, ఎంపీటీసీ లక్ష్మణ్, డీఈ శ్రీధర్ శెట్టి, ఏడీ చంద్రశేఖర్, ఏఈ జానకిరాం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, మాజీ జెడ్పీటీసీ వెంకట్ గౌడ్ నాయకులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి



అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మన్ననూరులో..

కొల్లాపూర్: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను గురువారం పట్టణంలోని పాతబస్టాండ్‌లో నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ప్రాణత్యాగం దేశ స్వాతంత్ర్యానికి బాటలు వేసిందన్నారు. నేటి తరానికి అల్లూరి ఆదర్శప్రాయుడన్నారు. కార్యక్రమంలో అల్లూరి స్వచ్ఛందసంస్థ అధ్యక్ష, కార్యదర్శులు పి.సత్యనారాయణ, వెంకటయ్య, నాయకులు జి.సుధాకర్, చక్రపాణి, బాబు, మల్లయ్య ఉన్నారు.

మన్ననూర్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, మన్యం మీరుడు అల్లూరి సీతారామరాజు జయంతులు, స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలను స్థానిక నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు వెంకటరమణ, సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ సంబుశోభ, మాజీ సర్పంచ్ బాల్‌నారాయణ, జయమ్మ, ప్రభావతమ్మ, పాల్గొన్నారు.

నిరుద్యోగ జేఏసీ నాయకుల ముందస్తు అరెస్టు



కొల్లాపూర్: మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గురువారం టీఎస్‌పీఎస్సీ కమిషనరేట్ కార్యాలయం ముట్టడికి నిరుద్యోగ జేఏసీ పిలుపునిచ్చింది. ఈ మేరకు నిరుద్యోగులు ముట్టడికి వెళ్లకుండా ముందస్తుగా పోలీసులు జేఏసీ నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మెగా డీఎస్సీని ప్రకటించాలని, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలన్నారు. నాయకులు ధారా శేఖర్, బి. దాస్, తిరుపతినాయక్, శివాజీ,శివ ఉన్నారు.

9న బహిరంగ వేలం

చారకొండ: మండల కేంద్రంలో గొర్రెల, మేకల సంత వేలాన్ని ఈనెల 9వ తేదీన పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి గణేష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ఈ నెల 8వ తేదీ వరకు చారకొండ గ్రామ పంచాయతీ పేరున డిమాండ్ డ్రాఫ్టు రూ. 50 వేలు చెల్లించి పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

శివాలయంలో అన్నదానం

దోమలపెంట: మాస శివరాత్రి పురస్కరించుకుని గురువారం స్థానిక శివాలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఆలయంలో అర్చకులు రామాంజనేయశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబసమేతంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

యూనిఫాం పంపిణీ



నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని మంతటి పాఠశాలలో గురువారం విద్యార్థులకు హెచ్‌ఎం కందూరి భాగ్యలక్ష్మి యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దీపిక, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రభుత్వం సమకూర్చిన యూనిఫాంలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రెహనాబేగం, బ్రహ్మం, శ్రీశైలం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జెమీల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్‌ఐటీకి విద్యార్థుల ఎంపిక



తెలకపల్లి: మండలంలోని గౌరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బాసర ట్రిబుల్‌ఐటీకి ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి తెలిపారు. 2023–24 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఏ ఉదయ్‌కిరణ్, కే లాల్‌కుమార్‌లు ట్రిబుల్ ఐటీకి ఎంపికై నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

మొక్కలు నాటిన యువకులు

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని ఆజాద్ చంద్రశేఖర్ మైదానంలో గురువారం యువకులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నరేష్ గౌడ్, మహేశ్వర్ రెడ్డి, సాయి, ఉదయ్, సందీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం రోశయ్యకు ఘన నివాళి



రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వెల్దండ: మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, కార్యదర్శి రమేష్, శ్రీధర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు వజ్రలింగం, బాలస్వామి, కుమారస్వామి, రమేష్, జగదీశ్వర్, శ్రీను, సైదులు, పాండు, శివకుమార్, రాఘవేందర్, కృష్ణ, సంతోష్ తదితరులు ఉన్నారు.

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ



మాట్లాడుతున్న జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి రూరల్: సాగు చేసే ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలని రైతులు తీర్మానించారు. గురువారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో అత్యవసర రైతు మహజన సభ నిర్వహించారు. కల్వకుర్తి, ఊర్కొండ మండలాల పరిధిలోని గ్రామాల నుంచి 257 మంది రైతులు హాజరయ్యారు. సాగు చేసే ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలని రైతులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధికారి రఘునాథ్ మాట్లాడుతూ రైతుల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో సీఏసీఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్, శ్యాంసుందర్, రాములు నాయక్, శ్రీనివాస్ రావు, రాజవర్ధన్ రెడ్డి, సీఈఓ వెంకట్ రెడ్డి, ఏఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు రామచందర్‌కు డాక్టరేట్



చారకొండ: మండలంలోని శేరిఅప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు, కవి మల్లెకెడి రామచందర్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. మహశ్వేతాదేవి–కేశవరెడ్డి నవలల్లో గిరిజన జీవన చిత్రన అనే అంశంపై డాక్టర్ కె. చంద్రశేఖర్ రావు పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు డాక్టరేట్ దక్కింది. ఈ సందర్భంగా మల్లెకెడి రామచందర్‌ను డాక్టర్ బి.రాజరత్నం, ప్రొఫెసర్ కాశీం, డాక్టర్ చావ్వా, వెంకట్ రెడ్డి, బండారి ప్రేమ్‌కుమార్, బంధుమిత్రులు అభినందించారు.

పంటల వివరాల నమోదు



వెల్దండ: మండలంలోని పెద్దాపూర్ క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లో ఏఈఓలు పర్యటిస్తున్నారు. గురువారం పెద్దాపూర్‌లో పంటల వివరాలను నమోదు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఏఈఓలు గణేష్, సురేష్‌గౌడ్‌లు పంట పొలాలను పరిశీలిస్తున్నారు. పత్తిపంట, మొక్క పంటలకు సోకుతున్న తెగుళ్ల నివారణకు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు ఉన్నారు.

మిషన్ భగీరథపై ఇంటింటి సర్వే



కొల్లాపూర్: పట్టణంలోని 6వ వార్డులో గురువారం మిషన్ భగీరథ పథకంలో భాగంగా అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యనాగరాజు సర్వేలో పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా లేదా అని ఇంటి యజమానులను అడిగి తెలుసుకున్నారు.

హిందూసంఘాల ఐక్యవేదిక కమిటీ ఏర్పాటు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం వద్ద గురువారం హిందూసంఘాల ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక కమిటీ ఏర్పాటు చేశారు. మండల కన్వీనర్‌గా పోల కిశోర్‌కుమార్, కోకన్వీనర్‌లుగా లింగం, గజేంద్రాచారి, నరేంద్రాచారిలను ఎన్నుకున్నారు. ఈ నెల 10న హిందూ సంఘాల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దండు నర్సింహ, బాలస్వామి, తగిలికృష్ణయ్య, బీమేష్, రాజశేఖర్, సురేష్, ఎల్లయ్య, మహేష్, శేఖర్, లింగస్వామి, మార్కండేయ, శివశంకర్, మల్లేష్, శ్రీకాంత్, సుగునాకర్‌రెడ్డి, రాచందర్, నర్సింహ పాల్గొన్నారు.



పాఠశాలల బంద్ విజయవంతం



కొల్లాపూర్‌లో బంద్‌లో పాల్గొన్న నాయకులు



వెల్దండలో

సాక్షి, నెట్‌వర్క్: నీట్ పరీక్షల నిర్వహణ తీరును నిరసిస్తూ వామపక్షాల విద్యార్థి సంఘాలు విద్యాసంస్థలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూ, జీవీఎస్ నాయకులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. నీట్, నెట్ పరీక్షలపై సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలన్నారు. నీట్ కౌన్సెలింగ్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తరుణ్, కైసర్, సాయి యాదవ్, శివశంకర్ తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి



మాట్లాడుతున్న డీపీఓ కృష్ణ

లింగాల: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి కృష్ణ సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యదర్శులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వర్షాకాలంలో మలేరియా, డయోరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. దోమల నివారణకు మందులను పిచికారి చేయించాలని, ఓవర్ హెడ్ ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా నిర్దేశించిన ప్రదేశాలలో మొక్కలను నాటించాలని ఉపాధి పథకం సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఏపీఓ ఇమాం అలీ, ఎంపీఓ కర్ణనాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తాం



నాగర్‌కర్నూల్‌లో కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



వెల్దండ మండలం అజిలాపూర్‌లో

నాగర్‌కర్నూల్‌రూరల్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా స్థానిక ట్యాంక్‌బండ్ బీసీ జాతీయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ళ నిరంజన్, నాగర్‌కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్, నాయకులు అశోక్, దశరథం నాయక్, కాశన్న, మధు, నవీన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి మల్లేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. 1946 నుంచి 1952 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొమురయ్య అమరుడయ్యారని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్మల, సైదులు, స్వామి, మహేష్, సుల్తాన్, సమీర్ పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని అజిలాపూర్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. నాయకులు వెంకటేష్‌కురుమ, బీరప్ప, మల్లేష్, జంగయ్య, దేవరాజ్, నిరంజన్, శ్రీశైలం, తిరుపతి తదితరులు ఉన్నారు.

బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు



లింగాలలో ప్రత్యేకాధికారిని సన్మానిస్తున్న ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు



కల్వకుర్తిలో బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రత్యేక అధికారి శ్రీనునాయక్

సాక్షి, నెట్‌వర్క్: జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో ఆయా మండలాలకు ఉన్నతాధికారులు ప్రత్యేక అధికారులను నియమించారు. గురువారం ఆయా మండలాల్లో అధికారులు బాధ్యతలు చేపట్టారు. చారకొంట మండల ప్రత్యేక అధికారిగా నాగర్‌కర్నూల్ డిస్ట్రిక్ కోఆపరేటివ్ ఆఫీసర్ రఘునాథ్ రావు బాధ్యతలు స్వీకరించారు. వెల్దండ మండల ప్రత్యేక అధికారిగా నియమితులైన ఖాజా నజీమ్ అలీ, లింగాల మండల ప్రత్యేకాధికారిగా డీపీఓ కృష్ణ, కల్వకుర్తి మండల ప్రత్యేక అధికారిగా కల్వకుర్తి ఆర్‌డీఓ శ్రీను నాయక్, ఊర్కొండ మండలం ప్రత్యేక అధికారిగా సంతోష్ రావులు నియామకం అయ్యారు. ఆయా మండల కేంద్రంలో సిబ్బంది వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు ఉన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

పాన్‌గల్: జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో గ్రామీణ ప్రాంతాల్లో తమ జీవితాలను ఫణంంగా పెట్టి ప్రజల ఆరోగ్యం కాపాడుతున్న కార్మికులను ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రెగ్యూలర్‌గా వేతనాలు అందకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యలను గాలి కొదిలేసిందని ధ్వజమెత్తారు. చాలా గ్రామ పంచాయతీల్లో నాలుగు, ఐదు నెలలకు పైగా వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు కుటుంబ పోషణ, పిల్లల చదువుకు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. కార్మికులకు సబ్బులు, నూనెలు, యూనిఫాం, బూట్లు, గ్లౌజులు అందించాలని, అర్హులైన వారికి ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. జీఓ నంబర్ 51ను సవరించాలని, కనీస వేతనం రూ.26 వేలు తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ విషయంపై ఫోన్‌లో జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తితో మాట్లాడి సమస్యలను వివరించారు. వారం రోజుల్లో పెండింగ్ వేతనాలు చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హామీ నెరవేర్చకుంటే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి స్తామని హెచ్చరించారు. అనంతరం కార్యాలయం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఎల్లయ్య, రంగస్వామి, సురేష్, బాలస్వామి, మద్దిలేటి, కిషన్ నాయక్, అర్జునయ్య, చంద్రశేఖర్, రాములమ్మ, దేవమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీల్‌చైర్ బహూకరణ

కల్వకుర్తి రూరల్: మండలంలోని జిల్లెలలో దివ్యాంగుడు కుశాల్‌కుమార్ గౌడ్‌కు మాజీ సర్పంచ్ జిల్లెల రాములు గురువారం వీల్‌చైర్‌ను బహూకరించారు. కార్యక్రమంలో రమేష్ నాయక్, రవి గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

